# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 436 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,మంగళవారం.12.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# నేడు ఎంపీల కొత్త భవన సముదాయం ప్రారంభం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

ఢిల్లీలో నేడు ఎంపీల కొత్త భవన సముదాయం ప్రారంభం కానుంది. ప్రధాని మోదీ దీన్ని ప్రారంభించనున్నారు. ఈ సముదాయంలో 184 టైప్-7 లగ్జరీ ఫ్లాట్లు నిర్మించబడ్డాయి. ప్రతి ఫ్లాట్ 5 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండి, ఎంపీ కార్యాలయం, సిబ్బంది నివాసం, కమ్యూనిటీ సెంటర్ సౌకర్యాలతో సజ్జమై ఉంది. ఎంపీల వసతి, పనితీరుకు అనుగుణంగా ఆధునిక వసతులు కల్పించబడినట్లు అధికారులు తెలిపారు..

# ముఖ్యమంత్రి పదవిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు

## సీఎల్పీగా ఉన్న తాను సీఎం పదవిని ఆశించానన్న భట్టి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

డిప్యూటీ సీఎం పదవితో సంతోషంగా ఉన్నానని వెల్లడి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని మాట ఇచ్చింది నిజమేనన్న భట్టి తాను ముఖ్యమంత్రి పదవిని ఆశించిన మాట నిజమేనని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సీఎల్పీ లీడర్ గా ఉన్న తాను సీఎం పదవిని ఆశించానని చెప్పారు. కానీ, పార్టీ హైకమాండ్ తనకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చిందని... ఈ పదవితో తాను సంతోషంగానే ఉన్నానని తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన మాట కూడా వాస్తవమేనని భట్టి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని... కాంగ్రెస్ దరిదాపుల్లోకి కూడా బీజేపీ, బీఆర్ఎస్ లు రాలేవని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నేతల మధ్య సఖ్యత లేదనే వార్తలపై ఆయన స్పందిస్తూ... పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రేణుకా చౌదరిలతో తనకు ఎలాంటి విభేదాలు లేవని చెప్పారు.




గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు ఎలా కట్టాలో ఏపీ ప్రభుత్వానికి తెలిస్తే... ఆ ప్రాజెక్టును ఎలా ఆపాలో తమకు తెలుసని భట్టి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదికను అసెంబ్లీలో పెడతామని... అవినీతికి పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో అసెంబ్లీ నిర్ణయిస్తుందని చెప్పారు.

# రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి అందుకే దక్కలేదు భట్టి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

ప్రభుత్వం, సీఎం రేవంత్పై ఆ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి ఛాన్స్ దొరికితే విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆయనకు మంత్రి పదవి దక్కకపోవడంతోనే అలా చేస్తున్నారనే టాక్ ఉంది. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. హైకమాండ్ ఆయనకు పదవిపై ఇచ్చిన హామీ నిజమేనంటూ.. ఓ టీవీ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. కేబినెట్ కూర్పులో పరిస్థితుల దృష్ట్యా రాజగోపాల్ రెడ్డి కి అవకాశం దక్కలేదని తెలిపారు.

# భట్టి చెప్పింది అలా అర్థం చేసుకున్న రాజగోపాల్ రెడ్డి ! తన మంత్రి పదవిని

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

అడ్డుకుంటున్నది రేవంత్ రెడ్డేనని గట్టి అభిప్రాయంతో ఉన్న రాజగోపాల్ రెడ్డి ఎవరేం చెప్పినా.. చూశారా.. తనకు అడ్డుపడుతుంది ముఖ్యమంత్రేనని చెప్పి నమ్మించేందుకు ప్రయత్నిస్తున్నారు. తాజాగా భట్టి విక్రమార్క్ ఓ టీవీ చానల్ కు ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో యాంకర్ రాజగోపాల్ రెడ్డి గురించి అడిగారు. అప్పుడు భట్టి నిజమే.. ఆయనకు మంత్రి పదవి ఇస్తామని హైకమాండ్ హామీ ఇచ్చింది.. కానీ కొన్ని సామాజిక సమీకరణాల వల్ల ఇవ్వలేకపోయాం అని చెప్పారు. ఆ పేపర్ కటింగ్‌ను ట్వీట్ చేసిన రాజగోపాల్ రెడ్డి.. ఇందులో ఎక్కడా రేవంత్ అంశం లేకపోయినా తీసుకు వచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు మంత్రి పదవి ఇస్తామన్న హామీని అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకుంటూ, అవమానిస్తున్న వాస్తవాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించిన మీకు ధన్యవాదాలు అని భట్టి గురించి ట్వీట్ చేశారు. నిజమా.. భట్టి అలా అన్నారా అని చాలా మంది పేపర్ కటింగ్ చదివారా.. ఎందుకైనా మంచిదని ఆ వీడియో ఇంటర్వ్యూ చూశారు. కానీ ఎక్కడా ఆ మాట లేదు. కానీ



రాజగోపాల్ రెడ్డి మాత్రం భట్టి తెలుగులో చెప్పిన మాటల్ని అలాగే అర్థం చేసుకుని ట్వీట్ చేశారు. పైగా తన కు మంత్రి పదవి ముఖ్యం కాదు. ప్రజలు తమకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని కోరుతున్నారు. తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆశిస్తున్నానని చెప్పుకొచ్చారు. తనకు మంత్రి పదవి ఇస్తేనే అవన్నీ చేసినట్లని.. లేకపోతే లేదని ఆయన అలా కవరింగ్ చేశారన్నమాట. రాజగోపాల్ రెడ్డి స్టైలే వేరు.









# ఆ ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయండిమంత్రి అనిత




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

రాష్ట్రంలో ఎల్లుండి నుంచి 4 రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించిన నేపథ్యంలో మంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు, విపత్తు నిర్వహణ శాఖ అధికారులతో మాట్లాడి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కువ నష్టం జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రమాద హాట్ స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

# ఫ్రీ బస్ నష్టాలు భరించలేక పోతున్నాం.. రూ.400 కోట్లకు గౌలిగూడ బస్టాండ్ తాకట్టు పెట్టండి!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

ఆర్టీసీ లాభాల్లో ఉందని గొప్పలు చెప్పుకుంటూ ఆస్తులు తాకట్టు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నిస్తున్న ఉద్యోగుల సంఘాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు పథకం వల్ల ఆర్టీసీ సంస్థ కోలుకోలేని స్థితికి చేరింది ఉద్యోగులకు జీతాలు, రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వడానికి అష్టకష్టాలు పడుతున్న ఆర్టీసీ యాజమాన్యం ఫ్రీ బస్సు నిధులను విడుదల చేయకపోవడంతో ఆస్తులను తాకట్టు పెట్టి ఉద్యోగులకు వేతనాలు ఇచ్చేందుకు సిద్ధమైన ప్రభుత్వం ఈ నేపథ్యంలో హైదరాబాద్ లోని 5.8ఎకరాల చారిత్రాత్మక గౌలిగూడ బస్టాండ్ తాకట్టు పెట్టేందుకు సిద్ధమవుతున్న ఆర్టీసీ కొల్లేటరల్ సెక్యూరిటీగాఉంచి హడ్కో నుండి రూ.400కోట్ల రుణాలు సమకూర్చనున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ లాభాల్లో ఉందని చెప్పుకుంటూ



ఆస్తులు అమ్మాల్సిన అవసరం ఏంటని, అసలు ప్రభుత్వం ఉచిత బస్సునిధులుఎన్ని ఇస్తుందని నిలదీస్తున్న ఉద్యోగుల సంఘాలనాయకులుఆర్టీసీఅప్పులనుండి బయట పడాలంటే రూ.11వేలకోట్లు అవసరమని తెలుపుతున్న అధికారులు

# కేటీఆర్ / కవిత.. రాఖీపే చర్చ..!

## రాఖీ వేళ కేటీఆర్, కవిత మధ్య దూరం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

'అన్నా.. రాఖీ కట్టడానికి రానా?' అని ఆమె మెసేజ్ చేయగా, ఆయన చాలా ఆలస్యంగా 'నేను ఔట్ ఆఫ్ స్టేషన్' అని రిప్లై ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. రాజకీయ వైరం వల్ల కొంతకాలంగా అన్నాచెల్లెళ్ల మధ్య మనస్పర్థలొచ్చిన సంగతి బహిరంగ రహస్యమే. కానీ కేటీఆర్ కావాలనే అందుబాటులో లేకుండా వెళ్లిపోయారని ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు.

# కర్ణాటక మంత్రి రాజన్న రాజీనామా

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

బెంగళూరు : కర్ణాటక సహకార మంత్రి కెఎన్ రాజన్న సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో 'ఓట్ల దొంగతనం' జరిగిందంటూ రాజన్న చేసిన బహిరంగ ప్రకటన రాజకీయ దుమారాన్ని రేపింది. రాజన్న వ్యాఖ్యలపై ఆగ్రహించిన కాంగ్రెస్ అధిష్టానం ఆయన రాజీనామా కోరింది. ఓ వైపు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటర్ల జాబితాలో అక్రమాలపై గళం విప్పుతుంటే మరోవైపు సొంత పార్టీ పైనే రాజన్న ఆరోపణలు సంధించడం కాంగ్రెస్‌ను కలవరపరచింది. ఎన్నికల జాబితాలో అవకతవకలపై తగిన చర్యలు తీసుకోవడంలో పార్టీ విఫలమైందని, కళ్లెదుటే అక్రమాలు జరిగినందుకు సిగ్గుపడాలని చెప్పారు. అక్రమాలను గుర్తించినప్పుడే అభ్యంతరాలు చెప్పి ఉండాల్సిందని, కానీ పార్టీ మౌనంగా ఉండిపోయిందని రాజన్న విమర్శించారు.

# రాజన్న సిరిసిల్ల రైతు బీమాకు వేళాయె

**13 తేదీలోగా దరఖాస్తుల స్వీకరణ**

**14న పాలసీ రెన్యూవల్**

**రైతువేదికల వద్ద దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు**

**ప్రభుత్వమే ప్రీమియం డబ్బుల చెల్లింపు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 11**

అన్నదాతల కుటుంబాలకు ధీమాగా మారిన రైతుబీమాకు వేళయింది. కొత్త పట్టాదారులు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఎనిమిదోసారి ఎల్ఐసీ ద్వారా ఫార్మర్స్ గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి రైతులను చేర్చే ప్రక్రియ మొదలైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రస్తుతం 80,185 మంది రైతులు బీమాలో నమోదై ఉన్నారు. ఈసారి కూడా ప్రభుత్వం రైతు కుటుంబాలకు ధీమా కల్పించేందుకు ప్రభుత్వం ప్రీమియం చెల్లించి అమలు చేస్తోంది.

60 ఏళ్లు నిండిన రైతులు తొలగింపు

రైతు బీమాలో చేరడానికి 18 నుంచి 59 ఏళ్ల వయస్సు ఉన్న వారు అర్హులు. గతంలో ఈ పథకం పరిధిలో ఉన్నవారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. గతంలో పాలసీలో ఉన్న వారందరి డేటాను పరిశీలించి తిరిగి పాలసీని పునరుద్ధరించ నున్నారు. ఇందులో 60 సంవత్సరాలు నిండిన రైతులను తొలగిస్తారు. దీంతోపాటు రైతు బీమా నమోదు చేసుకున్న రైతులు వారి నామినీ ఏదైనా కారణంతో




మృతిచెందినా, కొత్త నామినీలను నమోదు చేసే అవకాశం కల్పించింది. కొత్త నామినీ ఆధార్, బ్యాంక్ ఖాతా పాటు ఇతర వివరాలతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

కొత్త పట్టాదారులకు అవకాశం

రైతు బీమా పాలసీలో కొత్త పట్టాదారుల అవకాశం కల్పిస్తూ దరఖాస్తులను ఈనెల 13 తేదీ వరకు వ్యవసాయ అధికారులకు అందించాలి. రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలతో దరఖాస్తులు చేసుకోవచ్చు. కొత్త, పాత పట్టాదారులు, ఆర్వోఎఫ్ఆర్ పట్టాదారుల వివరాలను గ్రామాల వారీగా బీమా పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియను వ్యవసాయశాఖ నాలుగు కేటగిరీలుగా విభజించింది. ప్రాధాన్య క్రమంలో పాలసీ నమోదును పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టింది. (మిగతా 6 లో)

## యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ ను అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**నివాస్ న్యూస్ పాల్వంచ**

ప్రతి సంవత్సరము మాదిరిగానే ఈ సంవత్సరము 14వ యోగోత్సవము జనవరి నుండి ఈ నెల ఆగస్టు వరకు కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు యందు శివ జ్యోతి యోగ సెంటర్ వారు జాతీయస్థాయిలో నిర్వహించిన యోగోత్సవంలోని భాగంగా భద్రాద్రి కొత్తగూడెంనకు జూలై నెల మన జిల్లా యోగా క్రీడాకారులకు ఆన్లైన్ యోగ పోటీలకు పట్టణ ప్రముఖ యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ యోగా క్రీడా విద్యార్థులను పాల్గొనేటట్లు చేసి వారిని విజేతలుగా నిలిచేలా కృషి సల్పినారు. యోగా శిక్షితులైన యోగోత్సవ యోగ పోటీలో పాల్గొన్నందుకు విజేతలై నిలిచినందుకు ఆ సంస్థ జాతీయస్థాయి టీం కప్పు యోగా గురువులైన గుమలాపురం సత్యనారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ ను అభినందించారు. ఆయన మాట్లాడుతూ.. అత్యధిక స్థాయిలో యోగా సాధకులను యోగా క్రీడాకాలను అభివృద్ధి చేసి మన జిల్లా కీర్తి ప్రతిష్టల్ని దేశస్థాయిలో నిలపాలని అన్నారు. ఎక్కువమందికి యోగ విద్యా విజ్ఞానాన్ని అందజేయగలనని ఇంకా ఎక్కువ కృషి చేస్తానని ఆనందంతో యోగ గురువు తెలిపారు. యోగ శిక్షణ పొందిన యోగోత్సవ పోటీల్లో పాల్గొన్న శిక్షార్థులు రోహన్, సాత్విక్, బి.అను, బి.లాస్య, కె.లక్ష్మీ వరంగల్ యోగ ప్లేయర్, ఎస్.నికిత, ఎ.మోహిత్, గుమలాపురం సత్యనారాయణ యోగ మాస్టర్, మనస్విని, కిడ్స్ తదితరులు యోగ పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచారు.

## పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రి





**ములుగు నివాస్ న్యూస్ ఆగస్ట్ 11**

సోమవారం రోజు ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆయిల్ షెడ్ చైర్మన్ రాఘవ రెడ్డి విచ్చేసినారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా లీగల్ సెల్ చైర్మన్. కిరణ్ కుమార్ వర్మ మరియు రిటైర్ సీనియర్ ఇంజనీర్ఇరిగేషన్ డిపార్ట్మెంట్ గణపతి రావు పాల్గొనడం జరిగింది

## పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి. బీహార్లో ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR)పై చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష పార్టీల నేతలు నిరసనలు వ్యక్తం చేశారు. SIR వాపస్ లో'..SIR పే చర్చా కరో' అంటూ ప్రతిపక్ష ఎంపీలు నినాదాలతో హోరెత్తించారు. పదేపదే అడ్డు తగులుతూ సభలను ముందుకు సాగనివ్వలేదు. దీంతో రెండు సభలను వాయిదా వేశారు.

## గోవిందుడు కొండ పై గుప్పు గుప్పుమని

**తిరుమల తిరుపతి దేవస్థానం**
**పవిత్రమైన పుణ్యక్షేత్రం తిరుమల కొండ పై ధూమపానం కలకలం.**
**వరుస ఘటనలతో నిత్యం వార్తల్లో నిలుస్తున్న తిరుమల.**
**ఇంత సెక్యూర్టీ ఉన్నా సిగరెట్లు మాత్రం కొండ**
**పైకి వెళ్తున్నాయి అంటు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న భక్తులు**
**తిరుమల కొండపై బహిరంగంగానే ధూమపానం**
**చేస్తున్న ఓ వ్యక్తి సోషియల్ మీడియాలో వైరల్ అవుతోంది.**




**తిరుమల నివాస్ న్యూస్ ఆగస్టు 11**

5 /8 /2025 తేదీన అర్ధరాత్రి 2:30 నిమిషాలకు భక్తుడు విచ్చలవిడిగా సిగరెట్ తాగుతున్న దృశ్యం. మరో భక్తుడు వీడియో తీయడంతో ఈ దృశ్యాలు బయటకు వచ్చాయి. ఇంత బహిరంగంగానే ధూమపానం చేస్తుంటే ఎందుకు ఇంకా ఇతని పై చర్యలు తీసుకోలేదు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ దృశ్యాలు పై విచారణ చేపట్టలేదా. ఆ దృశ్యాలు చూసిన తరువాత టిబిసి రోడ్డు లేదా ఓల్డ్ కళ్యాణకట్ట రోడ్డు అంటున్న కొందరు స్థానికుల, భక్తులు.

## హైడ్రా సేవలు బంద్

**జీతాలు తగ్గించడంతో విధులు బహిష్కరించిన హైడ్రా మార్షల్స్**
**నిలిచిపోయిన ఎమర్జెన్సీ సేవలు, ఆగిపోయిన 51 హైడ్రా వాహనాలు**
**హైడ్రా ఉద్యోగులకు రూ.7000 జీతం**
**తగ్గిస్తూ ఇటీవల జీవో విడుదల చేసిన ప్రభుత్వం**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

దీంతో విధులు బహిష్కరిస్తున్నట్టు ప్రకటించిన హైడ్రా మార్షల్స్ హైడ్రా కంట్రోల్ వద్ద నిలిచిపోయిన ఎమర్జెన్సీ సేవలు, ఆగిపోయిన 51 హైడ్రా వాహనాలు హైదరాబాద్ నగరంలోని 150 డివిజన్లలో హైడ్రా సేవలకు అంతరాయం రేవంత్ రెడ్డి డిల్లీ నుండి వచ్చాక చర్చిస్తామని, అప్పటివరకు ఆగకపోతే రాజీనామా పత్రాలపై సంతకం చేయండి అంటూ మార్షల్స్ కు తెలిపిన హైడ్రా అధికారులు.

## నేడు మరోసారి క్రమశిక్షణ కమిటీ ముందు హాజరైన కొండా మురళి



**వరంగల్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి ఉంటా. మా రక్తంలోనే కాంగ్రెస్ ఉంది కాంగ్రెస్ లో తప్ప ఇంకెక్కడా ఉండలేము. రాహుల్ ప్రధాని కావాలి. రేవంత్ అన్న మహేష్ అన్న పైకి రావాలనేది దృష్టిలో ఉంచుకుని పనిచేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసి పనిచేసి పార్టీ విజయం కోసం కృషి చేస్తా పార్టీ ఆదేశాలను పాటిస్తూ చెప్పినట్లు నడుచుకుంటా.

## “మహారాష్ట్ర, ఒడిస్సాలో క్రైస్తవ వ్యతిరేక వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా ఆగ్రహం - వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా. పీటర్ నాయక్ లకావత్ తీవ్ర ఖండన”

**మహారాష్ట్రలో బీజేపీ ఎమ్మెల్యే గోపిచంద్ పడల్కర్ గారు క్రైస్తవ పాస్టర్లు మరియు వారి కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని చేసిన హింసాత్మక, ద్వేషపూరిత రెచ్చగొట్టే వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.**

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



విషయానికోస్తే ఛత్తిష్ ఘర్డ్ లో ఇద్దరు క్రైస్తవ సిస్టర్స్ పై జరిగిన అక్రమ అరెస్టును మరువకముందే మరో రెండు రాష్ట్రాల్లో చెలరేగిన హింసాత్మక, ద్వేషపూరిత, రెచ్చగొట్టే వ్యాఖ్యలపై వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా. పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ, భారత్ లో మానవత్వాన్ని మరిచి మతపిచ్చిపట్టి మనిషికి మనిషికి మధ్యలో మతంపేరుతో లేనిపోని అపోహలు సృష్టించి శాంతి భద్రతలకు విఘతం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్యంలో రాజ్యంగానికి విరోదంగా, మానవ హక్కుల పరిరక్షణకు వ్యతిరేకంగా పనిచేసే వారిని వారు ఎంతటివారైనా చట్టం చూస్తూ ఊరుకోబోదని డా పీటర్ నాయక్ తీవ్రంగా ఖండించారు.

ఈ క్రమములో వారు మాట్లాడుతూ, అందరు మనుష్యులే... ఇక్కడ అన్ని మతాల వారికి ఎవరి మతంపై వారికి సంపూర్ణధికారం మరియు స్వేచ్ఛ ఉందని వారు పేర్కొన్నారు. ఎవరు ఏ రంగంలో ఉంటే ఆ వ్యవస్థకు నైతిక విలువలు తెచ్చేలా పనిచేస్తే ప్రజలు సంతోషిస్తారు. అంతేకాదు ఈ దేశం యొక్క ఉన్నతిని కోరి ప్రపంచం మన దేశాన్ని కొనియాడేల మంచి పౌరులు అనిపించుకుంటారు.

జూలై 8న పుణే క్రైస్తవ ఫోరమ్ ఆధ్వర్యంలో పుణే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన నిర్వహించబడింది. ఈ సందర్భంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే పడల్కర్‌ను తక్షణమే అనర్హుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నేడు జూలై 11న ముంబై ఆజాద్ మైదాన్‌లో మరో పెద్ద శాంతియుత నిరసన చేపట్టనున్నారు అని వారు చెప్పారు.

క్రైస్తవ సంఘాల ప్రకటన ప్రకారం, జూన్ 17న సంగ్లీ (కుప్వాడ్)లో నిర్వహించిన టార్చ్ మార్చ్ సందర్భంగా పడల్కర్ గారు, పాస్టర్‌పై దాడి చేస్తే రూ. 3 లక్షలు, అవయవాలు విరగ్గొడితే రూ. 5 లక్షలు, పాస్టర్ మరియు కుటుంబాన్ని హత్య చేస్తే రూ. 11 లక్షల బహుమతి ప్రకటించినట్లు మా దృష్టికి వచ్చింది . ఇది హింసకు ప్రేరేపించడమే కాకుండా సామాజిక సౌహార్దానికి తీవ్రమైన ముప్పు అని నిరసనకారులు పేర్కొన్నారు. వారిని ఇబ్బంది పెట్టె హేయమైన చర్యలను మానుకోవాలి.

వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా. పీటర్ నాయక్ లకావత్ మాట్లాడుతూ – “మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుంటే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిశ్చేష్టులుగా చూడడం ఆందోళనకరం. ఇటువంటి నిర్లక్ష్యం ప్రపంచంలో ఏ దేశానికీ గాని, ప్రాంతానికీ గాని మంచిది కాదు. కాబట్టి వెంటనే స్పందించి గోపిచంద్ ఎమ్మెల్యేపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోవాలి” అని వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా. పీటర్ నాయక్ డిమాండ్ చేశారు.

## ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి లతో కలిసి కలెక్టరు (71) దరఖాస్తులు స్వీకరించారు....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు, 11 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా. ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి లతో కలిసి కలెక్టరు (71) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టరు అన్నారు.

అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు....

## రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంరైతన్న కన్నెర్ర

**వర్ధన్నపేట ఎం ఆర్ ఓ రాజన్ కార్యాలయంలోనే వంట వండుకొని నిరసన తెలిపిన రైతుమీ సమస్య పరిష్కరిస్తాం అని ఎం ఆర్ ఓ హామీ**


**వర్ధన్నపేట నివాస్ న్యూస్ ఆగస్టు 11**




అంటే ఇక్కడ బలిసినోడికి, రాజకీయ పలుకుబడి ఉన్నోడికి ఒక న్యాయం, పేద రైతు బిడ్డలకు ఒక న్యాయమాలి నిరసన తెలిపితేనో, ఆత్మహత్యాయత్నం చేసుకుంటేనో లేక ఇలా కార్యాలయంలో వంట వండుకుంటేనే సమస్యలు పరిష్కరించబడుతాయ8 నెలల నుండి ఒక సాధారణ పేద రైతును ఇంతలా అధికారులు తిప్పించుకుంటున్నారు అంటే ఏంటి అర్థం అదే బలిసినోడికి, రాజకీయ అండ ఉన్నవాడికి వెంటనే కుర్చీ వేసి మరి పనులు చేస్తారేమరి పన్నులు కడుతూ మీకు జీతం ఇస్తున్న ఈ రైతు పని చేయాలనే కనీస బాధ్యత లేదా పలుకుబడితో వచ్చే వాడికి సూచనలు, సలహాలు అవి సరిపోకపోతే వ్యవస్థలో ఉండే లూప్ హోల్స్ చెప్పి మరి వాళ్ళ పనులు చేసే అధికారులు ఏమి తెలియని ఒక పేద రైతు విషయంలో ఎందుకు ఇంత పట్టింపులేని తనంగా వ్యవహరిస్తున్నారు ఇలాంటి అనేక ప్రశ్నలు ప్రజల నుండి వెలువడుతున్నాయి ఇప్పటికైనా వర్ధన్నపేట కె.ఆర్ నాగరాజు స్పందించి ఎం.ఆర్ ఓ. మరియు ఉన్నత అధికారులతో మాట్లాడి వెంటనే రైతు నాంపల్లి కుమారస్వామి సమస్యను పరిష్కరించి న్యాయం చేయాల్సిందిగా మనవి.. అలాగే ఈ ఘటనలపై సమగ్రమైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకొని మరలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం

## టీటీడీకి రూ.20 లక్షలు విరాళం

**తిరుమల నివాస్ న్యూస్ ఆగస్టు 11**



తిరుమల, 2025 ఆగస్టు బెంగుళూరుకు చెందిన చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ శ్రీ ఎస్.ఎన్.వి.ఎల్. నరసింహ రాజు అనే భక్తుడు సోమవారం టీటీడీ ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు, ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత ప్రతినిధి శ్రీ మోహన్ కుమార్ రెడ్డి తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కులను అందజేశారు. టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే జారీ చేయబడింది.

## భూపాలపల్లి జిల్లాలో ఐటి పరిశ్రమ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పర్యటన!



**భూపాలపల్లి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 11**

తెలంగాణ ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో పర్యటించనున్నారు. స్థానిక బిఎల్ఎం గార్డెన్లో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మండలాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరు పత్రాలు సి ఎం ఆర్ ఎఫ్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ మేడిగడ్డ వద్ద ప్రమాదవ శాత్తు మరణించిన బాధిత కుటుంబాలను పరామర్శిం చనున్నారు. అనంతరం కాటారం గ్రామపంచాయతీ పరిధిలో 36 లక్షలతో నిర్మించిన చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్,మద్దులపల్లి, ధర్మసాగర్, అంకుశాపూర్, రేగుల గూడెం, నూతన గ్రామపంచాయతీ అంగన్వాడీల నూతన భవన నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా ములుగు పల్లి,మాదారం బోర్ల గూడెం, నూతన గ్రామపం చాయతీ, అంగన్వాడి, భవనాలకు కూడా శంకు స్థాపన చేయనున్నారు.

## భారత మహిళల్లో వేగంగా పెరుగుతున్న క్యాన్సర్ కేసులు ఫ్రీజ్‌ను త్వరగా వదిలించుకోండి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

ఫ్రీజ్ ఐటమ్స్ మరియు క్యాన్సర్ మధ్య సంబంధం ఏమిటి? పాల నుంచి పెరుగు, వెన్న వరకు...సాగో సోయా సాస్, పిండి, రవ్వ, ఊరగాయ, సుగంధ ద్రవ్యాలు బాదం కూరగాయలు,

ఫ్రిజ్‌లో ఏదైనా నింపండి

ఇది స్త్రీల వైఖరి. ఇది మాత్రమే కాదు తిన్న తర్వాత సగం పండు మిగిలిపోయింది. నిన్న వండిన పప్పు, అన్నం,కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు, అన్ని రకములు మసాలా ప్యాకెట్లు, చల్లని పానీయాలు, స్వీట్లు, ఖరీదైన వస్తువులు! మీ ఫ్రిజ్‌లో ఉన్న ఈ వస్తువులన్నీ చాలా మంచివని మీకు అపోహ ఉంది. కానీ అది క్యాన్సర్ వైరస్‌ని సృష్టిస్తోంది. మీరు 1,000 మంది వ్యక్తులపై జరిపిన అధ్యయనంలో 1,000 మందిలో 538 మంది క్యాన్సర్‌తో బాధపడుతున్నారని కనుగొన్నారు, వారిలో ఎక్కువ మంది మహిళలు. ఇక ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే.. ఈ 538 మంది మహిళలపై పైన చెప్పినట్లు ఫ్రిజ్‌లో ఉంచిన వస్తువులో కేన్సర్‌లో సంతోషాలు, బాధలు ఎక్కువయ్యాయి. ఫ్రిజ్‌లో భద్రపరచకుండా, మీకు వీలైనంత తెచ్చి చేయండి. సాంబార్, తాజా ఇడ్లీ, దోస, వడ మొదలైనవి, కీటకాలు శనగపిండి, ఇతర పిండి మొదలైనవాటిలో చాలా త్వరగా ప్రవేశిస్తాయి. రెండు రోజుల్లో మీకు కావలసినన్ని పండ్లు మరియు కూరగాయలు తీసుకురండి. ఏదైనా అదనపు పాలను 48 గంటలలోపు విసిరేయండి!

## మెడికల్ కళాశాల హాస్టల్ భవనాలు ప్రారంభించారు

**మెడికల్ కళాశాలలోని సమస్యలు పరిష్కరించాలి**
**ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు**



**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 11**

ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల ను ధర్నా అనంతరం సంబంది ఆర్ అండ్ /బి అధికారులతో చర్చలు,త్వరగా హస్టల్ ప్రారంబిస్తామని అధికారులు హామీ హస్టల్లు ప్రారంబించకపోతే ,మెడికల్ విద్యార్థులతో కలిసి కలెక్టర్ ముందు ధర్నా చేస్తాం అని ఎస్.ఎఫ్.ఐ నేతలు వెల్లడి ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు బానోత్ సింహద్రి, మహబూబాబాద్ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు భాషాపాక పవన్,గుండ్ల రాకేష్ పట్టణ నాయకులు మహేష్,వినోద్ ,యాకన్న,వీరన్న,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

## హట్కర్ రజిత రాజన్న అల్లుడు కుమార్తె అక్షిత రాజ్ అభిలాష్ నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్య నాయకులు....





**హనుమకొండ జిల్లా ఆగస్టు 10 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

హనుమకొండ జిల్లా భీమారం ఫంక్షన్ హాల్ లో ఈరోజు హట్కర్ రజిత రాజన్న కుమార్తె అక్షిత రాజ్ భూక్య రూప శంకర్ నాయక్ కుమారుడు అభిలాష్ మ్యారేజ్ లో నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వదించిన బంజారా బంధుమిత్ర బృందం అధ్యక్షులు వి ఎన్ నాయక్ ఆర్ డి ఓ డి ఎస్ వెంకన్న నాయక్ లావుడియా గోవర్ధన్ లావుడియా రాజు నాయక్ జర్నలిస్ట్ రమేష్ నాయక్ భారతి ధరమ్ సింగ్ రాంసింగ్ రాందాస్ చరణ్ సింగ్ ఫుల్ సింగ్ జవహర్ లాల్ నాయక్ రాజు నాయక్ రామ్ చందర్ నాయక్ జవహర్లాల్ బంధుమిత్రులు లావుడియా తారా బాయి జ్యోతి బాలు నాయక్ శారద రాము నాయక్ చాందిదాసు నాయక్ సరోజన విజయ రఘురాం అజ్మీర ఆనందాదేవి రవి నాయక్ హార్డ్కర్ రజిత రాజన్న అజ్మీర వసంత చీమన్ నాయక్ అరవింద్ అనూష మాలోతు సునీత హనుమంతు హేమంత్ నాయక్ సరిత సజన్ నాయక్ లావుడియా వనిత గోవర్ధన్ కళ్యాణ్ విజయ హేమ నాయక్ శ్రీవిద్య శ్రీకాంత్ లావుడియా పల్లవి రాజు నాయక్ జర్నలిస్ట్ జీవన సేహ్వాగ్ సరిత గణపతి పృధ్వి సురేష్ నందిని సునీత సునీల్ రితిక హర్షవర్ధన్ కల్పన గోపాల్ రేవంత్ సిద్ధార్థ్ నాయక్ కవిత జైపాల్ వర్షిని వర్షిత్ కుమారి రాజు నాయక్ సహస్త్ర సంధ్య సందీప్ కుమార్ తేజశ్రీ శన్విక్ సుజాత ఉదయ్ సింగ్ అక్షిత రక్షిత్ మమత సంతోష్ సరిత జెల్ సింగ్ అనుదీప్ అభిష్ట హట్కర్ శిరీష తిరుపతి ఆధ్యా శ్రీ అర్జున్ వినాయక్ హట్కర్ శ్యామల నాయక్ హట్కర్ సీతారాం జీవిత . బానోత్ రాజశ్రీ స్వామీ లాల్ భానోత్ స్వప్న కిషోర్ బాదావత్ కస్తూరి శ్రీకాంత్ అజ్మీర భూమిక రాజేష్ వెంకటేష్ అనిల్ నందిని అరవింద్ అభినందన్ రాజ్ మొదలైన వారు పాల్గొని నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించడం జరిగింది.....

## తమిళనాడు లోని నైవేలి లో బంజారా తీజ్ ఉత్సాహం కమిటీ ఆధ్వర్యంలో తీజ్ ఉత్సవాలు







**తమిళనాడు నైవేలి ఆగస్టు 11 న్యూస్ ప్రతినిధి:-**

బంజారా టీజ్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో తమిళనాడు నైవేలి లో బంజారా 30 కుటుంబాల తో ఒకే చోట తీజ్ పండుగ నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం తొామిది రోజులు మేరమయాడి సేవాలాల్ మహారాజు కు పూజ చేసి సాంప్రదాయ పద్ధతిగా ప్రతిరోజు బుట్టలో నీళ్లు పోసి కార్యక్రమము బంజారా పెండ్లి గాని అమ్మాయిల చే ఉదయం మధ్యాహ్నం సాయంత్రం నీళ్లు పోసి పూజ చేసి ప్రతిరోజు సాయంత్రం ఆటపాటలతో సాంప్రదాయ పద్ధతిగా అన్నదాన కార్యక్రమం తీజ్ ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమములు ఇస్తున్న బంజారా నైవేలి బిడ్డలు వేరే వేరే ప్రదేశాల నుండి వచ్చిన ఉద్యోగం కోసం ఒకే చోట తీజ్ పండుగ నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం ఇందులో ముఖ్యులు కేతావత్ సందీప్ కుమార్ మాధవి ,నిహా శ్రీ , దీవిన్, సునీత శ్రీనివాస్ నాయక్, సౌజన్య గోవిందు నాయక్, శ్రీలక్ష్మి హరి కిరణ్, జీవిత ఉపేందర్, స్వాతి లచ్చిరాం, రమాదేవి సంతోష్, విజయలక్ష్మి నాగరాజు, సాహితీ నితిన్, ఇందు కృపాకర్, గౌతమి రాజ్ కుమార్, సుజాత శ్రీనివాస్, స్వప్న నరేష్, ఝాన్సీ శ్రీరాములు, ప్రియాంక లక్పతి, సునీత సునీల్, రాహుల్ మరియు తదితరులు టీజ్ ఉత్సాహ కమిటీలో ఉత్సాహంగా పాల్గొని తొమ్మిది రోజులపాటు ఆటపాటలతో సహకరిస్తున్న బంజారా ముద్దుబిడ్డలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా తీజ్ ఉత్సవ కమిటీ....

## మంత్రి కొండా సురేఖ ఇల్లు ముట్టడించిన మధ్యాహ్న భోజన కార్మికులు



మధ్యాహ్న భోజన పథకం పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నామని కార్మికుల ఆగ్రహం మధ్యాహ్న భోజన బాధ్యతలు అక్షయపాత్ర సంస్థకు




ఇవ్వొద్దని డిమాండ్ చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన తెలుపుతున్న వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

## రాహుల్‌కు నోటీసులా? వాళ్లెవరు? ఈసీపై డీకే శివకుమార్ ఫైర్

**ఓట్ల మోసం ఆరోపణలపై రాహుల్ గాంధీకి కర్ణాటక ఈసీ నోటీసులు**
**రాహుల్‌కు నోటీసులిచ్చే అధికారం ఎన్నికల సంఘానికి లేదన్న డీకే శివకుమార్**
**అవసరమైతే మేమే ఈసీకి నోటీసులు ఇస్తామంటూ డీకే హెచ్చరిక**
**షకున్ రాణి అనే మహిళ రెండుసార్లు ఓటేశారని రాహుల్ ఆరోపణ**
**ఆరోపణలపై ఆధారాలు సమర్పించాలని రాహుల్‌ను కోరిన ఎన్నికల అధికారి**

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కర్ణాటక రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేయడంపై ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చే అధికారం ఎన్నికల సంఘానికి లేదని ఆయన సోమవారం స్పష్టం చేశారు. అవసరమైతే తామే ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. బెంగళూరులో విలేకరులతో మాట్లాడుతూ, "రాహుల్ గాంధీకి నోటీసులు ఇవ్వడానికి వాళ్లెవరు? వాళ్లను నోటీసులు ఇవ్వమనండి. నోటీసులు ఇచ్చే అధికారం మాకుంది, మేమే వాళ్లకు నోటీసులు పంపిస్తాం" అని డీకే శివకుమార్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యబద్ధంగా తాము ఎన్నికల్లో గెలిచామని, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే హక్కు మాత్రమే ఈసీకి ఉందని, తమకు నోటీసులు జారీ చేసే హక్కు లేదని ఆయన అన్నారు. ఈసీ నోటీసులపై చట్టపరంగా స్పందిస్తామని తెలిపారు.

అసలేం జరిగింది?

ఎన్నికల్లో మోసం జరిగిందంటూ రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు సమర్పించాలని కోరుతూ కర్ణాటక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) వి. అన్బుకుమార్ ఆదివారం ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఆగస్టు 7న ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో షకున్ రాణి అనే మహిళ రెండుసార్లు ఓటు వేశారని రాహుల్ ఆరోపించారు. పోలింగ్ అధికారి రికార్డుల ప్రకారమే తాను




ఈ విషయం చెబుతున్నానని, అందుకు సంబంధించిన పత్రాన్ని కూడా ప్రదర్శించారు. అయితే, రాహుల్ చూపించిన పత్రం అధికారికమైనది కాదని సీఈఓ తన నోటీసులో పేర్కొన్నారు. తాము జరిపిన ప్రాథమిక విచారణలో షకున్ రాణి ఒక్కసారే ఓటు వేసినట్లు తేలిందని వివరించారు. ఈ నేపథ్యంలో, షకున్ రాణి గానీ, మరెవరైనా గానీ రెండుసార్లు ఓటు వేశారని నిర్ధారణకు రావడానికి మీ వద్ద ఉన్న ఆధారాలను, సంబంధిత పత్రాలను సమర్పించాలని రాహుల్ గాంధీని ఆ నోటీసులో కోరారు. దీని ఆధారంగా తాము పూర్తిస్థాయి విచారణ చేపడతామని తెలిపారు. ఈ నెల 8న జరిగిన ఓ ర్యాలీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, గత 10 ఏళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వీడియో రికార్డింగ్‌లను భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే, ఈసీఐ నేరాన్ని దాచిపెడుతున్నట్లేనని ఆయన ఆరోపించారు.

## ఎన్ఎస్‌డీఎల్‌లో పెట్టుబడితో ఎస్‌బీఐకి భారీ జాక్‌పాట్ రూ.1.20 కోట్ల పెట్టుబడి విలువ రూ.7,801 కోట్లకు చేరిక

**కేవలం మూడు రోజుల్లోనే 6,50,000 శాతం రాబడి**
**స్టాక్ మార్కెట్ లిస్టింగ్ తర్వాత షేరు ధరలో భారీ పెరుగుదల**
**ఐడీబీఐ, ఎన్ఎస్ఈ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులకు కూడా భారీ లాభాలు**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)కు ఊహించని జాక్‌పాట్ తగిలింది. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్)లో పెట్టిన చిన్న పెట్టుబడి, ఇప్పుడు ఆ బ్యాంకుకు సిరుల పంట పండించింది. కేవలం రూ.1.20 కోట్లతో కొనుగోలు చేసిన వాటా విలువ, స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయిన మూడంటే మూడు రోజుల్లోనే ఏకంగా రూ.7,801 కోట్లకు చేరడం సంచలనం సృష్టిస్తోంది. ఎన్ఎస్‌డీఎల్ కంపెనీ ఆగస్టు 8న స్టాక్ మార్కెట్‌లో అరంగేట్రం చేసింది. ఇష్యూ ధర రూ.800 కాగా, 10 శాతం ప్రీమియంతో రూ.880 వద్ద లిస్ట్ అయింది. అప్పటి నుంచి వెనుదిరిగి చూడని ఈ షేరు, కేవలం 72 గంటల్లోనే రూ.1,300.30 స్థాయికి దూసుకెళ్లింది. దీంతో ఇష్యూ ధరతో పోలిస్తే 62.5 శాతం వృద్ధి నమోదైంది. ఈ భారీ లాభాలతో అందరికంటే ఎక్కువగా లబ్ధి పొందింది ఎస్‌బీఐ. చాలా సంవత్సరాల క్రితం, ఎస్‌బీఐ కేవలం రూ.2 చొప్పున 60 లక్షల ఎన్ఎస్‌డీఎల్ షేర్లను కొనుగోలు చేసింది. దీని కోసం అయిన ఖర్చు కేవలం రూ.1.20 కోట్లు మాత్రమే. నేడు ఆ వాటా విలువ రూ.7,801.80 కోట్లకు పెరిగింది. అంటే, ఎన్‌బీఐకి కాగితాలపైనే (పేపర్ ప్రాఫిట్) రూ.7,800.60 కోట్ల లాభం వచ్చినట్టు. ఇది దాదాపు 6,50,050 శాతం రాబడి కావడం గమనార్హం. ఎస్‌బీఐతో పాటు ఇతర బ్యాంకులు కూడా భారీ లాభాలను ఆర్జించాయి.




ఐడీబీఐ బ్యాంక్ కూడా రూ.2 చొప్పున రూ.5.99 కోట్లతో కొన్న వాటా విలువ ఇప్పుడు రూ.3,898 కోట్లకు చేరింది. యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (ఎస్‌యూయూటీఐ) రూ.2.04 కోట్లతో కొన్న షేర్ల విలువ రూ.1,332 కోట్లకు పెరిగింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) రూ.12.28 చొప్పున పెట్టిన రూ.36.84 కోట్ల పెట్టుబడి, ఇప్పుడు 105 రెట్లు పెరిగి రూ.3,900 కోట్లకు చేరింది. అదేవిధంగా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ.150.54 కోట్ల పెట్టుబడిపై రూ.1,507 కోట్ల లాభం పొందగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2.66 కోట్ల పెట్టుబడిపై రూ.664 కోట్ల లాభాన్ని ఆర్జించింది. మొత్తంగా ఎన్ఎన్‌డీఎల్ లిస్టింగ్ దాని ప్రారంభ పెట్టుబడిదారులకు కనకవర్షం కురిపించింది.

## ఢిల్లీలో కేంద్ర హోమ్ శాఖ మంత్రితో ఉమ్మడి జిల్లా ఎంపీలు ఎమ్మెల్యేలతో పాటు కలసిన ఎమ్మెల్యే అమిలినేని,

ఢిల్లీ /హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 11 ఉమ్మడి అనంతపురం జిల్లాలో 50 ఏళ్లకు పైగా ప్రభుత్వానికి సమాన్తరంగా సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ కోసం ఉమ్మడి జిల్లా ఎంపీలు, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్ర బాబు, పరిటాల సునీత, దగ్గుబాటి వెంకటప్రసాద్, ఎమ్మెస్ రాజు, ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరాములు నేడు ఢిల్లీలో కేంద్రం పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు తో కలిసి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా తో కలిశారు. కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు



తీసుకుని ఆర్డీటీ సంస్థ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయించి జిల్లాలోని పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు

## మంచిర్యాలలో రోడ్డు ప్రమాదంఆవు యజమాని అరెస్ట్




**మంచిర్యాల్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**


మంచిర్యాల పట్టణంలో వాహన ప్రమాదానికి కారణమైన ఆవు యజమానిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ మజారోద్దీన్ తెలిపారు. కరీంనగర్కు చెందిన చిట్టిబాబు ఆగస్టు 8న తన కుటుంబంతో కలిసి కారులో మంచిర్యాలకు వస్తుండగా, అడ్డంగా ఉన్న ఆవును ఢీకొట్టారు ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఆవును రోడ్డుపై వదిలేసిన యజమాని కార్తీక్పై బాధితుడి సోదరుడు మణిబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పైన మండిపడిన వర్కింగ్ ప్రెసిడెంట్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 11 ఫోన్ టాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ చేసిన తన అడ్డగోలు, చిల్లర వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు లీగల్ నోటీసు పంపనున్నట్లు తెలిపిన కేటీఆర్ బండి సంజయ్ 48 గంటల్లోగా క్షమాపణ చెప్పాలి లేకుంటే బండి సంజయ్ ను కోర్టుకు లాగుతామని కేటీఆర్ హెచ్చరిక ఫోన్ ట్యాపింగ్ బండి సంజయ్ చేసిన ఆరోపణల్లో ఒక్క శాతం నిజం ఉందని నిరూపించాలని కేటీఆర్ సవాల్ కేంద్ర మంత్రిగా పనిచేస్తున్న బండి సంజయ్కి నిఘా వ్యవస్థ ఎలా పని చేస్తుందో అనే అంశంలో కనీస అవగాహన లేదు నిఘా వ్యవస్థల నిర్వాహన పైన కనీస పరిజ్ఞానం కూడా లేదు. ఫోన్ టాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ అబద్దాలు, అనుచిత వ్యాఖ్యలు, ప్రకటనలు అన్ని హద్దులు దాటాయి. ఇంత దిగజారుడు ఆరోపణలు, చిల్లర మాటలు, బజారు మాటలు మాట్లాడడం బండి సంజయ్ కి అలవాటుగా మారింది ఆయన ఫోన్ టాపింగ్ వ్యవహారంలో మాట్లాడిన ప్రతిసారి మరింత దిగజారి మాట్లాడుతున్నాడు బాధ్యత కలిగిన కేంద్ర మంత్రిగా పనిచేయడం అంటే ఢిల్లీ బాసుల చెప్పులు మూసినంత ఈజీ కాదని బండి సంజయ్ కి ఇప్పటికైనా తెలుసుకుంటే మంచిది కేవలం తనకు రాజకీయ ప్రాధాన్యత దక్కకపోవడంతోనే, కేవలం వార్తల్లో నిలవాలని తనకు అలవాటైన చౌకబారు వీధి నాటకాలకు తెరలేపిండు.

## హై అలర్ట్ ప్రకటించిన తెలంగాణ వాతావరణ శాఖ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

ఈనెల 14 నుంచి 17 వరకు అతిభారీ వర్షాలు కురిసే ఛాన్స్.. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ.. హైదరాబాద్ లోనూ ఒకట్రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం.. ఆగస్టు 15న భారీ వర్షాలు కురుస్తాయని అంచనా.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన..

## బీసీ బిల్లులపై 4 నెలలుగా నో రెస్పాన్స్అభ్యర్థించిన, ఆందోళన చేసిన స్పందించని కేంద్రం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

బీసీ బిల్లులపై నో రెస్పాన్స్ రాష్ట్రపతి కార్యాలయం నుంచి రాని క్లారిటీ 4 నెలలుగా పెండింగ్.. ఢిల్లీలో ఆందోళనలు చేసినా స్పందించని కేంద్రం నాడు బిహార్ బిల్లులకు 10 రోజుల్లోనే గవర్నర్ ఆమోదం తెలంగాణ బిల్లులు మాత్రం రాష్ట్రపతికి ట్రాన్స్ఫర్ కేంద్రం కావాలనే జాప్యం చేస్తున్నదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఫైర్

## సారు మాకు న్యాయం చేయండి

### జిన్నారం జంగంపేట రైతుల ఆవేదన



**జిన్నారం మండలం నివాస్ న్యూస్ ఆగస్ట్ 11**

తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసిన రైతులు, నాయకులు. 15 రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపుతానని తహసిల్దార్ హామీ. సంఘీభావం తెలిపిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ జిన్నారం మండలంలోని జిన్నారం,జంగంపేట గ్రామ రైతులు తమ భూములపై న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ జిన్నారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. జంగంపేట, జిన్నారం గ్రామాల్లోని అసైన్ భూములను జిహెచ్ఎంసి, టీజీఐఐసీకి అప్పగించిన తర్వాత, సంబంధిత అధికారులు రైతులకు కేవలం 600 గజాల సర్టిఫికెట్ ఇచ్చి బాధ్యత నుంచి తప్పించుకున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపకుండా, భూమి నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ అన్యాయానికి అడ్డుకట్ట వేయాలని వారు కోరారు. ధర్నా సమయంలో రైతులు తమ సమస్యలను వివరంగా వివరించి వినతిపత్రాన్ని తహసిల్దార్కి అందజేశారు. దీనిపై తహసిల్దార్ జిహెచ్ఎంసికి సంబంధించిన భూమి సమస్యను 15 రోజుల లోపు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్, రైతుల పక్షాన మాట్లాడుతూ.. ప్రభుత్వం, అధికారులు వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని అన్నారు. నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరేందర్, కదీర్, కృష్ణ గౌడ్, రామకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, భ్రమేందర్ గౌడ్, రైతులు మల్లేష్, వెంకటేష్, విఠల్,యాదయ్య, నర్సిములు, శ్రీనివాస్, రాంచంధర్,దుర్గయ్య, మహేష్, వెంకట్ రెడ్డి, ఈశ్వరయ్య, పోచయ్య, శ్రీనివాస్, దుర్గయ్యా, రమేష్, కృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కడప పులివెందుల, ఒంటిమిట్ట రెండు మండలాలల్లో రేపటి నుంచి జరిగే జడ్పీటీసీ ఎన్నికలకు ఇవాళ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు అందజేత.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

రెండు మండలాలల్లో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు. పులివెందులలో బందోబస్తును పర్యవేక్షిస్తున్న కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్. పులివెందులలో 700 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు. ఒంటిమిట్టలో 700 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు.. రెండు మండలాలు, జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటు. పోలింగ్ పూర్తయ్యే వరకు స్థానికేతరులు ఉండకూడదని పోలీసుల హెచ్చరిక.

## ప్రకృతి హరిత దీక్షురాలు చిరంజీవి నైనిక రజువాను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**ఎస్పీకి మొక్కను అందించిన నైనిక రజువా, మొక్కల రాజశేఖర్**




**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

ప్రకృతి హరిత దీక్షలో భాగంగా వందలాది మొక్కలు నాటి, ప్రముఖులకి బొకే బదులు మొక్కని అందించి శుభాకాంక్షలు తెలుపుతూ, వివిధ సభలు సమావేశాలలో పాల్గొన్న అతిధులకి పచ్చని మొక్కలు ఇచ్చిస్వాగతం పలుకుతూ,పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేస్తున్న ప్రకృతి హరిత దీక్షు రాలు, కొత్తగూడెం సెయింట్ మేరీస్ పాఠశాల 6వ తరగతి విద్యార్థిని నైనిక రజువాను జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం గ్రీన్ మోటార్ వెహికిల్ గార్డెన్ వ్యవస్థాపకులు, ప్రకృతి ప్రేమికులు, సింగరేణియన్ మొక్కల రాజశేఖర్తో కలిసి నైనిక రజువా సోమవారం జిల్లా ఎస్పీని కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా నైనికను ఎస్పీ పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి శ్రీకారం చుట్టిన 'ఏక్ పేడ్ మాకే నామ్' కార్యక్రమం నుంచి ప్రేరణ పొంది 2024 నుంచి పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో మొక్కల రాజశేఖర్ సహకారంతో మొక్కలు నాటడం, గింజలు సేకరించడం నాటడం,కాటన్ బ్యాగులు వాడాలని, స్టీలు బాటిల్ ప్రకృతి సంబంధిత బాటిల్స్ లలో నీరు తాగాలని, వన్యప్రాణుల రక్షణ కొరకు కృషి చేస్తున్నానని ఈ ప్రకృతి సేవ కార్యక్రమాలను చేపడుతున్నట్లు నైనిక ఎస్పీకి వివరించింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో చిన్న నాటి నుంచే భాగస్వామ్యం కావడం ఆదర్శనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలను అందరూ ప్రోత్సహించాలని సూచించారు. భవిష్యత్తులో నైనిక రజువా చేపట్టే కార్యక్రమాలకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. చిన్నారులకి పెద్దవారికి ప్రకృతి హరిత దీక్ష ఇచ్చి అందరూ ప్రకృతి సేవలు చేయుటకు కృషి చేస్తున్న కె ఎన్ రాజశేఖర్ ప్రకృతి ప్రేమికుడు నీ అభినందించారు,

## ఈడీ విచారణకు హాజరైన దగ్గుబాటి రానా.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

బెట్టింగ్ యాప్స్ తో సంబంధాలపై ఈడీ విచారణ. బ్యాంకు లావాదేవీలు, ఆర్థికపరమైన అంశాలపై ప్రశ్నలు. హవాలా రూపంలో డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు. మనీలాండరింగ్ కోణంలో దగ్గుబాటి రానా విచారణ.

## నెలాఖరులో 'స్థానిక' నగారా

### సన్నద్ధంగా ఉండాలని క్యాడర్కు టీపీసీసీ ఆదేశాలు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 11**

స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ నెలాఖరులో నగారా మోగే అవకాశాలున్నాయి. ఎన్నికలకు క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ను సన్నద్ధం చేయాలని టీపీసీసీ నుంచి ఎమ్మెల్యేలు, నాయకులకు ఆదేశాలు అందినట్లు సమాచారం, రాజకీయాల్లో, విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయమై చేసిన బిల్లులు, ఆర్డినెన్స్లు ఆమోదం కోసం రాష్ట్రపతి చెంతకు చేరాయి. వాటిని ఆమో దించేలా ఇటీవల మూడు రోజుల పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి సహ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు ఢిల్లీలోనే ఉన్నారు. జంతర్ మంతర్ వద్ద ఇండియా కూటమి ఎంపీలతో కలిసి ధర్నా చేశారు. పార్లమెంట్లో చర్చకు వాయిదా తీర్మానాలు ఇస్తే ప్రభుత్వం తోసి పుచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించిన మేరకు గడువు ముంచుకు వస్తున్నది. ఆ గడువులోగానే ఎన్నికలు నిర్వహించేం దుకు ముందుకు పోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఓవైపు..42 శాతం బీసీ రిజర్వేషన్లపై కేంద్రంపై ఒత్తిడి పెంచుతూనే, మరోవైపు ఎన్నికల నిర్వహణకు అధికార పార్టీ సన్నద్ధం అవుతున్నది. రాజకీయాల వ్యవహారాల కమిటీ (పీఏసీ)లో, మంత్రులతో చర్చించిన తర్వాత ఎన్నికలపై ముందుకు సాగుతామని సీఎం రేవంత్రెడ్డి ప్రకటించిన మేరకు రెండు, మూడు రోజుల్లో సమావేశాలు నిర్వహిం చేందుకు సన్నద్ధం అవుతున్నారని పార్టీ వర్గాల సమాచారం. ఎన్నికల విషయమై ప్రభుత్వం మూడు మార్గాలను అన్వేషిస్తున్నది. గత ప్రభుత్వ హయాంలో తీసుక వచ్చిన పంచాయతీరాజ్ చట్టంలో పేర్కొన్న 50 శాతం రిజర్వేషన్ల నిబంధనను పక్కనబెట్టి జీఓ తీసుకరావడం, ఎన్నికలు నిర్వహించకుండా నిలువరించడం, పార్టీ పరంగా 42 శాతం సీట్లు కేటాయించే మార్గాలను అన్వేషిస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఇప్పటికే ఆలస్యమయ్యింది. ఏడాది నుంచి ఏడాదిన్నర కాలంగా మండల, జిల్లా పరిషత్లు, గ్రామ పంచాయతీలు, ఆరు మాసాలుగా మున్సి పాలిటీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నది. ఎన్నికలు నిర్వహించని కారణంగా కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు రాక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడింది. ఎన్నికల నిర్వహణలో జాప్యంపై ప్రభుత్వంపై రాజకీయ పక్షాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.

పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించే యోచనరిజర్వేషన్లపై జీఓ తీసుక వస్తే ఎవరైనా కోర్టును ఆశ్రయించే అవకాశాలు న్నాయి. చివరగా పార్టీ పరంగా 42 శాతం సీట్లు బీసీలకు కేటాయించి ముందుకు పోవాలని భావిస్తున్నారు. మొదట జీఓ జారీ చేసి, దాని పర్యావసానాన్ని గమనిం చిన తర్వాత ఎన్నికల షెడ్యూల్ను విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఎట్టిపరిస్థితుల్లో ఈ నెలాఖరు వరకు గ్రామ పంచాయతీ లేదా మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఏదో ఒక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశాలున్నాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కలిపి 50 శాతానికి మించకుండానే జనాభా, ఓటర్ల ప్రాతిపదికన స్థానాలను రిజర్వు చేయనున్నారు. సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జడ్పీ చైర్మన్ స్థానాలకు రొటేషన్ ప్రకారమే రిజర్వు చేయనున్నారు. 42 శాతం రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం లభించకుంటే ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ వైఖరిని ఎండగట్టాలని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టంలో చేసిన 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల విషయాన్ని కూడా ప్రజల్లోకి తీసుకపోవాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన 20 నెలల కాలంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి గురించి విస్తృత ప్రచారం చేపట్టాలని నిర్ణయించారు. చట్టపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చేసిన కులగణన సర్వే, అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లులు, పంచాయతీరాజ్ చట్ట సవరణ కోసం తీసుక వచ్చిన ఆర్డినెన్స్ల గురించి ప్రజలకు వివరించాలని భావిస్తున్నారు. ఈ నెలాఖరు వరకు నగారా మోగే అవకాశాలున్నాయని, స్థానిక ఎన్నికలకు పార్టీ క్యాడర్ సన్నద్ధంగా ఉండాలని టీపీసీసీ నుంచి ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తున్నది. పెద్దపల్లి జిల్లాలో 263 గ్రామ పంచాయతీలు, 13 మం డల, జిల్లా పరిషత్ స్థానాలను, 137 ఎంపీటీసీ స్థానాల్లో మెజారిటీ స్థానాలను చేజిక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ తహతహలాడుతోంది.

## మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.....







మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు, 11 నివాస్ న్యూస్ ప్రతినిధి:- సివిల్స్ చేయాలనే ఆసక్తి ఉన్న విద్యార్థులకు అవసరమైన మార్గనిర్దేశాన్ని, మెటిరియల్ ను అందించడమే కాకుండా, ఎప్పుడైన సరే అందుబాటులో ఉంటూ మీకు కావలసిన సలహా, సూచనలను అందిస్తానని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి తన మెయిల్ ఐడిని విద్యార్థులకు తెలియజేసారు. సోమవారం కీసర మండలం అంకిరెడ్డి పల్లిలో ఉప్పల్, కుత్బుల్లాపూర్ లకు నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. విద్యార్థులు గౌరవ వందనంతో కలెక్టరుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ స్కూల్, కాలేజీ స్ట్రేంత్ ఎంత మంది విద్యార్థులున్నారని, బిల్డింగ్ అద్దె ఎంత చెల్లిస్తున్నారని ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ వివరాలు తెలుపుతూ యజమాని అద్దె పెంచాలని అడుగుతున్నారని, వాడుకునేందుకు నీరు సరిపోవడం లేదని, ఒక బోరు వేయించాలని, అదే విధంగా చిన్న చిన్న మరమ్మత్తులు ఉన్నాయని కలెక్టరుకు వివరించారు. కలెక్టరు స్పందిస్తూ ఎస్టిమేషన్ నివేదికలను తనకు పంపాలని సూచించారు. ఎంఈసి సెకండ్ ఇయర్ తరగతి విద్యార్థులతో కలెక్టరు మాట్లాడుతూ గణితం, కామర్స్, ఎకనామిక్స్ సబ్జెక్టుల పై వారికి భోధించారు. స్టాక్ మార్కెట్ బ్యాంకింగ్, షేర్స్, టెక్నాలజీ అనాలసిస్, ఫండమెంటల్ అనాలసిస్ వంటి అంశాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మీరు శ్రద్దగా బాగా చదువుకోవాలని, భవిష్యత్తులో మీకు ఉద్యోగ పరంగా గాని, వ్యాపార పరంగా గాని అవసరమైన సహాయాన్ని తప్పకుండా అందిస్తానని కలెక్టరు విద్యార్థులకు హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు కలెక్టర్ తెలిపారు. మీరు భవిష్యత్తులో ఎక్కడైన ఇంటర్వ్యూలకు వెళితే సబ్జెక్టు పై పూర్తి విషయ పరిజ్ఞానంతో ఎటువంటి ప్రశ్నలకైన సమాధానమిచ్చే విధంగా సంసిద్దమై వెళ్లాలని విద్యార్థులకు కలెక్టరు సూచించారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తూన్నారా అని ఆరా తీశారు. అనంతరం స్టోర్ లోని వంట సామాగ్రిని పరిశీలించి ఎక్స్పైరీ డేట్ ఎప్పటికప్పుడు చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో కీసర ఎం ఆర్ఓ అశోక్, ప్రిన్సిపల్ రాజమణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

## అమరావతి : పీ-4పై రేపు సీఎం చంద్రబాబు నేతృత్వంలో కీలక భేటీ.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 11

నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్‌పై చర్చ.

## ఏపీలో మహిళలకు ఉచిత బస్సు స్త్రీ శక్తి పథకం జీవో జారీ చేసిన ప్రభుత్వం

### ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభం.



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

TR&B Department - Implementation of "Free Bus Travel for Women Scheme i.e. STREE SHAKTI SCHEME" in five (5) categories of buses of Andhra Pradesh State Road Transport Corporation (APSRTC)/AP Public Transport Department (APPTD) across the State of Andhra Pradesh and launching the scheme on 15th August 2025 –Orders –issued.

TRANSPORT, ROADS & BUILDINGS (PTD.I) DEPARTMENT

G.O.MS.No. 27 Dated: 11-08-2025

Read the following:-

1. From the Commissioner, Public Transport Department letter No. T1/743(01)/2024-OPD(T), Dt.10.10.2024.
2. G.O.Rt.No.2196, G.A. (Cabinet.I) Department, dated:21.12.2024
3. Memo.No: 2587351/250/2024-PTD.I dated.01-01-2025
4. From the Commissioner, PTD letter No.T1/743(01)/2024-OPD-T, dated.09.01.2025 and 29.01.2025
5. Memo.No: 2587351/250/2024-PTD.I dated.16-06-2025
6. From the Commissioner, PTD letter No.T1/743(02)/2024-OPD-T, dated.22.07.2025 & 25 [illegible]
7. Minutes of the Meeting [illegible] implementation of "Free Bus Travel for women [illegible] buses in Andhra Pradesh held on 04.08.2025 in the [illegible], Room No.131, 2nd Building A.P. Secretariat [illegible]

ORDER:

1. In the circumstances reported by the Commissioner, PTD & E.O. MD, APSRTC, A.P., Vijayawada in the letter 6th read above and based on the recommendations of Group of Ministers (GOM) constituted in the G.O. 2nd read above, in the meeting held on 04.08.2025 in the 7th read above, Government hereby decided for implementation of "Free Bus Travel for Women Scheme i.e. STREE SHAKTI SCHEME" in five (5) categories of buses of Andhra Pradesh State Road Transport Corporation (APSRTC)/AP Public Transport Department (APPTD) across the State of Andhra Pradesh. The following guidelines are prescribed for implementation of "STREE SHAKTI SCHEME" by the Andhra Pradesh State Road Transport Corporation (APSRTC)/AP Public Transport Department(APPTD):

a. "Free Bus Travel for Women Scheme i.e. Stree Shakti Scheme" will be implemented across the State of Andhra Pradesh.
b. The Scheme would be launched on 15th August 2025.
c. The scheme is to be christened as STREE SHAKTI.
d. All the girls, women and transgender individuals with domicile status Andhra Pradesh, subject to the production of valid identity proof, be the beneficiaries of the Scheme.
e. To start the scheme with the existing fleet only and depending on the requirement and response, new additional buses shall be procured and introduced.
f. The Scheme can be implemented only in certain types of services i.e. Pallevelugu, Ultra Pallevelugu, City Ordinary, Metro Express and Express services.
g. The Scheme is not applicable for all Non-stop Services, Interstate services of any category and Contract Carriage Services, Chartered services and Package Tours.
h. Implementation of the Scheme is also not applicable for Saptagiri Express, Ultra Deluxe, Super Luxury, Star Liner and all AC products.
i. The eligible women are permitted to travel in enclave route services for free.
j. Security of the women passengers shall be the top priority and the supply of body-worn cameras to all women conductors and installation of CC cameras in all buses may be contemplated.
k. Public amenities like provision of Fans, Chairs, Drinking water and Toilet facilities to be improved in all Bus stations.
l. The procurement of Electric buses and extension of the Scheme w.r.t. electric buses be thought over, subject to Cabinet's approval.
m. To issue zero fare tickets to all eligible women travellers.
n. Government shall reimburse the expenditure to APSRTC based on the claim of Zero Fare tickets

2. The Commissioner, Public Transport Department and E.O. MD, APSRTC, Vijayawada shall take immediate further action for effective implementation of the "STREE SHAKTI SCHEME", accordingly.

3. This order is issued with the concurrence of the Finance(FMU-TR&B) Department vide their U.O.No:FIN01-FMU0MISC(null)/98/2025-FMU-TR-B. Computer No.2795277, dated 23.07.2025.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

KANTILAL DANDE
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Commissioner, Public Transport Department & E.O. MD, APSRTC, Vijayawada.
Copy to:
The GA(Cabinet) Department
The Finance (FMU-TR&B) Department
All the Collectors & District Magistrates in the State
The Pay and Accounts Officer, Mangalagiri
The Director of Treasuries and Accounts, Mangalagiri
The Principal Accountant General, Vijayawada
The PS to Secretary to CM (PPS), CMO, A.P. Secretariat
The OSD to Chief Secretary to Govt., A.P. Secretariat
OSD to Minister for Transport, Youth & Sports.
PS to Prl. Secretary to Govt., T,R&B Department.
Sf/Sc (2587351)

// FORWARDED :: BY ORDER //

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 11

ఏ బస్సుల్లో ఉచిత ప్రయాణం పల్లెవెలుగు అల్ట్రా పల్లెవేలుగు .సిటీ ఆర్డినరీ మెట్రో ఎక్స్‌ప్రెస్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఈ బస్సుల్లో వర్తించదు:లినాన్-స్టాప్ సర్వీసులు, ఇంటర్‌స్టేట్ బస్సులుకాంట్రాక్ట్ క్యారేజ్, చార్టర్డ్, ప్యాకేజ్ టూర్లు. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్, అన్ని ఏ.సి.బస్సులు. ప్రయాణ సమయంలో మహిళలు జీరో టికెట్ ఇస్తారు. ఇందుకు అయ్యే ఖర్చు ఏపీఎస్‌ఆర్టీసీకి ప్రభుత్వం రీయింబర్స్ చేస్తుంది.

## సత్యనారాయణ కాలనీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ బర్తడే వేడుకలు నిర్వహించిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి






నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం

నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, బోర్వెల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సత్యనారాయణ కాలనీ బిల్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి నరేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికికాలనీవాసులుఅసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## గాజాలో ఐదుగురు జర్నలిస్టుల హత్య

టెల్ అవీవ్ : గాజాలో ఇజ్రాయిల్ మారణహోమాన్ని ప్రపంచానికి తెలుపుతున్న జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని నెతన్యాహు సైన్యం ఆదివారం రాత్రి కాల్పులకు తెగబడింది. గాజాలోని అల్ షీఫా హాస్పటల్ ప్రదాన ద్వారం వెలుపల ఉన్న టెంట్‌పై జరిపిన కాల్పుల్లో ఐదుగురు ఆల్ జజీరా జర్నలిస్టలు అనాస్ అల్ షరీఫ్ (ప్రముఖ రిపోర్టర్), మహ్మద్ క్రిఖే (కరస్పాండెంట్ ), ఇబ్రహిం జహెర్ (కెమెరామెన్), మహ్మద్ నౌఫాల్ (కెమెరామెన్), మొమెన్ అలీవా (అసిస్టెంట్) మరణించారు. వీరితోపాటు ఫ్రిలాన్స్ జర్నలిస్ట్ మహ్మద్ అల్ ఖల్దితో పాటు మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారని వితౌట్ బోర్డర్స్ సంస్థ తెలిపింది. ఇజ్రాయిల్ ఈ దాడిని అధికారికంగా అంగీకరించింది. దాడిలో మరణించిన అన్సాల్ షరీఫ్‌కు హమాస్‌తో సంబంధముందని, ఉగ్రవాదని ఆరోపించింది. ఆల్ జజీరా యాజమాన్యం ఈ హత్యాకాండని ఖండించింది. ఇది గొంతు నొక్కే ప్రయత్నం, మీడియా స్వేచ్ఛపై ప్రణాళికాబద్ధమైన దాడి అని విమర్శించింది.

## ఏపీ లిక్కర్ స్కాం కేసుపై 200 పేజీలతో ఏసీబీ కోర్టులో సిట్ రెండో చార్జ్‌షీట్.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 11

రెండో చార్జ్‌షీట్‌లో ముగ్గురి పాత్రపై కీలక ఆధారాలు పొందుపరిచిన సిట్.. జగన్ కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతీసిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప పాత్రపై వివరించిన సిట్ బిగ్‌బాస్ ఆదేశాల మేరకే మద్యం విధానం మార్పు, సిండికేట్ సమావేశాలు.. ముడుపుల వ్యవహారం జరిగినట్లు నిర్ధారణకు వచ్చిన సిట్ అధికారులు మద్యం విధానం మార్పు, అమలు, కమీషన్లు సహా ఇతర వ్యవహారాలను గత సీఎంఓ నుంచి ఆదేశాలు సహా పర్యవేక్షించిన ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి మద్యం ముడుపులను ఎలా సేకరించాలి, ఎక్కడ దాచాలి.. బ్లాక్‌ను వైట్‌గా ఎలా మార్చాలనే అంశాలపై బాలాజీ గోవిందప్ప సూచనలు. ముగ్గురి కాల్ డేటా రికార్డు, గూగుల్ టేకాట్ సహా ల్యాప్‌టాప్‌ల్లోని వివరాలను రెండో చార్జ్‌షీట్‌లో పొందుపరిచిన సిట్.

## అమరావతి కొత్త జిల్లాల మార్పులకు సంబంధించి ప్రభుత్వం కసరత్తు.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 11

జిల్లాల సంఖ్య 26 నుంచి 32కి పెరిగే అవకాశం. కృష్ణా జిల్లా నుంచి పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాలను ఎన్టీఆర్ జిల్లాలోకి మార్చే ఆలోచన అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలు మళ్లీ ప్రకాశంలోకి మార్పు. కొత్తగా మార్కాపురం,అమరావతి,గూడూరు, ఆదోని,పలాస,మదనపల్లి జిల్లాలు వచ్చే అవకాశం. జిల్లా కేంద్రాల దూరం తగ్గించడం పాలనా సౌలభ్యంపై ప్రభుత్వం దృష్టి.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### తెలంగాణరాష్ట్ర మంత్రి సీతక్క





ములుగు నివాస్ న్యూస్ ఆగస్టు 11

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ను మంత్రి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క జనరల్ హాస్పిటల్ వార్డులను, చికిత్స పొందుతున్న రోగులను, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకన్నారు. ఈ సందర్భంగా ఇటీవల క్యాన్సర్ ఆపరేషన్ అయిన వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. , జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి. రాజేంద్ర శేఖర్ డాక్టర్లను, హాస్పటల్ సిబ్బందిని అభినందించారు. జనరల్ విభాగంలో ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడానికి బిల్డింగ్ పై అంతస్తు నిర్మాణం చేపడతామని, ములుగు జిల్లాలో అన్ని రకాల ఆపరేషన్లు జనరల్ హాస్పిటల్ లోనే జరిపించడానికి అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి చంద్రశేఖర్, అసిస్టెంట్ డైరెక్టర్ గఫర్, ఆర్ఎంఓ సంపత్ హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### మొదటి పేజీ తరువాయి

## రాజన్న సిరిసిల్ల రైతు బీమాకు వేళాయె

కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన వారికి కేటగిరీ ప్రాధాన్యం ఇస్తూ వారి వివరాలను బీమా పోర్టల్‌లో నమోదు చేయడానికి ఈనెల 13వ తేదీ వరకు పూర్తిచేసే విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఐదెకరాల కన్నా తక్కువ వ్యవసాయ భూమి కలిగిన..

పాత పట్టాదారుల వివరాలను కూడా రెండో కేటగిరీ కింద 13వ తేదీలోగా అప్‌లోడ్ చేయాలి. మూడో కేటగిరీ కింద గతంలో రైతు బీమా కింద ఎనిమిదో సంవత్సరం పాలసీలోను కొనసాగే అర్హులైన రైతుల వివరాలను మండల వ్యవసాయ అధికారులు లాగిన్‌లో అందుబాటులో ఉంచాలని, పొరపాట్లు ఉంటే సవరించడంతోపాటు కొత్త వివరాలు ఏమైనా వస్తే వాటిని చేర్చి తిరిగి ఏఈవో లాగిన్‌లోకి పంపాలి. ఈ ప్రక్రియ 12వ తేదీలోగా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఐదెకరాల భూమిపైన ఉన్న రైతులు ఇప్పటివరకు రైతు బీమా పరిధిలోకి రాని వారిని గుర్తించి వారు వివరాలను సైతం 13వ తేదీ నాటికి పోర్టల్‌లో చేర్చాల్సి ఉంటుంది. ఈనెల 14 వ తేదీ వరకు రైతు బీమా పాలసీలు రెన్యువల్ చేయనున్నారు. రైతులు బీమా కోసం తన వివరాలను అందించడానికి రైతు వేదికల వద్ద వ్యవసాయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

రూ 133.75 కోట్ల బీమా పరిహారం

జిల్లాలో 2018 నుంచి ఇప్పటివరకు బీమా పథకంలో రైతులు నమోదవుతూ వస్తున్నారు. 2024-25 సంవత్సరంలో 80,185 మంది రైతులు నమోదయ్యారు. ఈసారి కొత్తగా ఆరు వేల మంది రైతులు నమోదయ్యే అవకాశం ఉంది. జిల్లాలో ఇప్పటివరకు రైతు బీమా ద్వారా 2,675 మంది రైతు కుటుంబాలు బీమా పరిహారం పొందారు. 2018లో 318 మంది, 2019లో 337 మంది, 2020లో 536 మంది, 2021లో 387 మంది, 2022లో 376మంది, 2023లో 385 మంది, 2024లో 336 మంది రైతులు చనిపోగా వారి కుటుంబాలు బీమా సాయాన్ని పొందాయి. ఇప్పటివరకు రూ 133.75 కోట్ల వరకు బీమా పరిహారం పొందారు.

వ్యవసాయ లెక్కలు ఇలా.

ప్రభుత్వం గతంలో జరిపిన వ్యవసాయ గణాంకాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో 1,10,883 మంది రైతులకు సంబంధించి 2,43,157.16 ఎకరాల వ్యవసాయ భూమి లెక్కలోకి వచ్చింది. ఎస్సీలకు సంబంధించి 15,219 మంది రైతులకు 25,242.04 ఎకరాల భూమి ఉంది. ఎస్టీలకు సంబంధించి 3,742 మంది రైతులకు 8,769.14 ఎకరాల భూమి ఉండగా ఇతర సామాజిక వర్గాల్లో 91,919 మంది రైతులకు 2,09,627.17 ఎకరాలు ఉంది. 20,879 మంది మహిళ రైతులకు 44,460.15 ఎకరాల భూమి ఉంది.

కొత్త రైతులు దరఖాస్తు చేసుకోవాలి

ప్రభుత్వం రైతు బీమా పథకం రెన్యువల్ కోసం మార్గదర్శకాలు జారీ చేసింది. కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు 13వ తేదీలోగా బీమా పాలసీ కోసం దరఖాస్తులు చేసుకోవాలి.

ఇప్పటికే బీమా పథకంలో ఉన్న రైతులు నామినీలు, ఇతర మార్పులు, చేర్పులు ఉంటే వివరాలు అందించాలి. రైతులకు వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండి దరఖాస్తులు తీసుకుంటారు.

## ఔటర్ రింగ్ రోడ్డుపై పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ ని ఢీ కొట్టిన టాటా ఇంట్రా వాహనం, ఔటర్ కూలీలు అక్కడికక్కడే మృతి.....

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు, 11నివాస్ న్యూస్ ప్రతినిధి:- కీసర పోలీస్ స్టేషన్ పరిధి ఔటర్ రింగ్ రోడ్ పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఔటర్ రింగ్ రోడ్డుపై పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ ని ఢీ కొట్టిన టాటా ఇంట్రా వాహనం, ఔటర్ కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. గాజువాక నుండి సెల్ ఫోన్ టవర్ సామగ్రితో మేడ్చల్ వస్తున్న టాటా ఇంట్రా వాహనం ఘట్కేసర్ నుంచి షామీర్పేట్ వెళ్లే దారిలో కీసర సమీపంలో డ్రైవర్ గణేష్ మద్యం మత్తులో వేగంగా అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని ఢీ కొట్టాడు. మృతులు ఒరిస్సా ప్రాంతానికి చెందిన నారాయణ 28 సం. చెక్మోహన్ 24 సం. జైరామ్ 32 సంవత్సరాలు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని యేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వాహనం డ్రైవర్ గణేష్ ని అదుపులోకి తీసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తముద్రేహాలను గాంధీ హాస్పిటల్ కి తరలించారు....








## రిమ్స్ అదిలాబాద్‌లో సదుపాయాల సంక్షోభం

### "ఆసుపత్రి గడప దాటితే ప్రాణ సంకటం!"
### "ప్రజల ప్రాణాల పట్ల డాక్టర్ల నిర్లక్ష్యం?" - చుంచు కుమార్ (ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు)



అదిలాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 11:

ప్రభుత్వ ఆసుపత్రి – ప్రజలకు అది దేవాలయం, వైద్యులు అందులో దేవుళ్లు. కానీ రిమ్స్ అదిలాబాద్‌లో ఈ నమ్మకం చీలిపోతోంది. ఎంతో దూరం ప్రయాణించి ఆశతో వచ్చే రోగులు, బెడ్ లేక, మందులు లేక, నీరు లేక, పరికరాలు లేక తిరిగి కన్నీరు మింగుకుంటూ వెళ్తున్నారు. వైద్యులు, అధికారులు కళ్లముందు ఈ దృశ్యం ప్రతిరోజూ పునరావృతమవుతూనే ఉంది.

ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ ఆవేదన వ్యక్తం చేస్తూ అన్నారు:

"ప్రభుత్వ దవాఖాన గోడలు ప్రజల ప్రాణాల రక్షణకు కంచె కావాలి. కానీ ఇక్కడ గోడలు ఉన్నా గుండె లేదు. వైద్యులు దేవుళ్లుగా సేవ చేయాలి, కానీ రోగుల మనసు విరిచే పరిస్థితులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం ఇప్పుడే మేల్కొని కనీస వసతులు కల్పించాలి."

అక్కడి పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నా
పట్టించుకునే నాథుడే కరువయ్యాడు:
బెడ్ కోసం ఎదురు చూపులు
మందు కోసం అల్లాడే కళ్లు
పరికరాల కోసం బతిమిలాడే చేతులు
నీటి కోసం తడబడే పెదవులు
ఇది అధికారుల నిర్లక్ష్యమా?
లేక ప్రభుత్వ అలసత్వమా?
అనేది ప్రతి రోగి, ప్రతి బంధువు నోటి మాటగా మారింది.

ధనిక –పేద తేడా లేకుండా అందరికీ వైద్యం అందించే కేంద్రం కావాల్సిన రిమ్స్ అదిలాబాద్, ఇప్పుడు అనారోగ్యానికి చికిత్స కంటే "నిర్లక్ష్యం" అనే మహారోగాన్ని వ్యాప్తి చేస్తున్నట్టుంది. ఈ పరిస్థితి కొనసాగితే ప్రజల నమ్మకం కూలిపోవడమే కాదు, ఆరోగ్య వ్యవస్థపై అసహనం మరిగిపోతుంది.

ప్రజలు, మేధావులు, విద్యార్థులు, వైద్యులు – అందరూ కలిసి ఈ సమస్యను స్వరం చేయాల్సిన సమయం వచ్చింది. రోగుల ప్రాణాలు, ఆరోగ్యం వంటి అంశాలలో "రేపు చూద్దాం" అనే మాటకు ఇక స్థానం లేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి, కనీస సౌకర్యాలను కల్పించి, రోగుల కళ్లలో మళ్లీ నమ్మకం వెలిగించాలి.

## సగం ప్రపంచాన్ని నాశనం చేస్తాం

ఫ్లోరిడా : అమెరికా పర్యటనలో ఉన్న పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ భారత్‌పై తీవ్ర వాఖ్యలు చేశారు. పాక్ అణ్వాయుధ దేశమని, మేము మనిగిపోతున్నామని భావిస్తే సగం ప్రపంచాన్ని నాశనం చేస్తామని రెచ్చిపోయారు. భారత్ సింధు నదిపై డ్యామ్‌లు నిర్మిస్తే క్షిపణులు ఉపయోగించి పేల్చేస్తామని బెదిరించారు.. ఫ్లోరిడాలోని టంపాలో ఆ దేశ ప్రవాసుల సమావేశం జరిగింది. దీనికి హాజరైన మునీర్ భారత్‌పై మరోసారి తన అక్కసును వెళ్లగక్కారు.. కాశ్మీర్ పాకిస్తాన్‌కు జీవనాధారమని, భారత్ అంతర్గత వ్యవహారం ఎంతమాత్రం కాదన్నారు. అది ఎప్పటికీ పరిష్కారం కాని అంతర్జాతీయ సమస్య అని, ఇటీవల జరిగిన భారత్ , పాక్ ఘర్షణల్లో తమ దేశం దృఢంగా, బలంగా బదులిచ్చిందని, ట్రంప్ మధ్యవర్తిత్వం బాగా ఉపయోగపడిందని ఆయన్ని ప్రశంసించారు. భారత్ దురాక్రమణ చేస్తే తగిన విదంగా బదులిస్తామని చెప్పుకొచ్చారు.అయితే అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశం అనంతరం మునీర్ ఈ వాఖ్యలు చేయడం గమనార్హం